ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 19-7-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కొద్దిసేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు.

2. వికసిత్ బారత్ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన సాంకేతిక పునాదులు సిద్ధం చేస్తున్నామని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

3. హైదరాబాద్‌లో రేపు జరగనున్న లాల్ దర్వాజ బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

4. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ రోజు, రేపు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**తెలంగాణ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కొద్ది సేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రధాన న్యాయమూర్తి తో ప్రమాణం చేయించారు. అంతకు ముందు, జస్టిస్ సింగ్ త్రిపుర హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. సుప్రీంకోర్ట్ కొలీజియం సిఫార్స్ తో ఇటీవల తెలంగాణ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్ట్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ PS Koshy, ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి

పలువురు న్యాయమూర్తులు , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**BYTE**

**MSL**

**అశ్విని వైష్ణవ్**

వికసిత్ బారత్ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన సాంకేతిక పునాదులు సిద్ధం చేస్తున్నామని కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. హైదరాబాద్ ఐఐటి 14వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర మంత్రి మాట్లాడుతూ... ఐఐటీ ల ఆవిష్కరణలు దేశ అభివృద్ధికి దోహదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ , ఏ ఐ మిషన్ టెక్నాలజీ , సెమీ కండక్టర్ , రంగాల్లో ఎన్నో విప్లవా త్మక పరిశోధనలు వచ్చాయని పేర్కొన్నారు. 4జీ , 5జీ సాంకేతిక రంగంలో చైనా , దక్షిణ కొరియా.. వంటి దేశాలతో పోటీపడి అనేక ఆవిష్కరణలతో దూసుకెళుతుందని చెప్పారు. 90 వేల 4జీ టెలికం టవర్లు ఉన్నాయని, 5జీ పరిశోధనలు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు.

**------------ బైట్ అశ్విని వైష్ణవ్ ----------**

ఐఐటి స్నాతకోత్సవంలో పలువురు విద్యార్థులకు కేంద్ర మంత్రి పతకాలు అందజేశారు. ఐఐటి స్నాతకోత్సవంలో విద్యార్థులకు కేంద్ర మంత్రి బంగారు పతకాలు అందజేశారు. అశ్విన వైష్ణవ్ రెండు రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ మధ్యాహ్నం, కాజీపేటలో 500 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో అభివృద్ధి చేస్తున్న రైల్వే తయారీ యూనిట్ పురోగతిని సమీక్షిస్తారు.
అనంతరం కాచిగూడ – జోధ్ పూర్ నూతన ఎక్స్ ప్రెస్ రైలును కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఈసాయంత్రం కాచిగూడ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభిస్తారు. దక్షిణ మద్య రైల్వే మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ఇతర ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఈ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభంతో రాజస్తాన్ నుంచి ఉపాధి

కోసం హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వలస వచ్చి నివసిస్తున్న ప్రజల రాకపోకలు సులభతరం కానున్నాయి.

**MSL/సంగారెడ్డి-పీటీసీ/డెస్క్**

**Add**

ఇలా ఉండగా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ్ అమంత్రితో కలసి కాజీపేట బయలుదేరి వెళ్ళారు. కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని మంత్రులు పరిశీలిస్తారు. BJP రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , పలువురు ప్రజా ప్రతినిధులు కూడా వారి వెంట్ ఉన్నారు.

**ఎంఎస్ఎల్**

**అశ్విని వైష్ణవ్ పర్యటన**

అనంతరం కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ , కిషన్ రెడ్డి కాజీపేటలోని రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించనున్నారు. రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు 80 శాతం పూర్తిగా వస్తున్న నేపథ్యంలో మంత్రి అశ్విని వైష్ణవ్ పనుల పురోగతిని పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**పీటీసీ-వరంగల్**

**పొన్నం ప్రభాకర్**

కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులకు ఎలాంటి ఆటంకం లేకుండా సమయానికి అందజేస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఈ రోజు 25 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హుస్నాబాద్

నియోజకవర్గంలో అన్ని మండలాల్లో  జాప్యం చేయకుండా  కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు ఇస్తున్నామని, వివాహం చేసుకున్న వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**సౌండ్ బైట్ : మంత్రి పొన్నం ప్రభాకర్**

పిటిసి, సిద్దిపేట

**ఎప్ సెట్**

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన  ఎస్ సెట్-2025 కౌన్సెలింగ్ లో మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. 172 కాలేజీల్లో 77 వేల 561 మందికి సీట్లను కేటాయించామని, మరో 5వేల 493 సీట్లు ఖాళీగా ఉన్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో తెలిపారు.  సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల  22లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ఆమె సూచించారు.

**డెస్క్**

**ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి**

రాష్ట్రంలోని మహిళలను కోటేశ్వరులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని మహబూబ్ నగర్ శాసనసభ్యుడు శ్రీనివాస్ రెడ్డి  చెప్పారు. మహబూబ్ నగర్ లోని శిల్పారామంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ  వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల అభివృద్ధి కోసం  తమ ప్రభుత్వం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు.

**Byte MLA SRINIVAS REDDY**

**పీటీసీ-మహబూబ్ నగర్**

**బోనాలు**

హైదరాబాద్‌లో ఆషాఢ మాసం బోనాలు ముగింపు దశకు చేరుకున్నాయి.     రేపు, ఎల్లుండి లాల్ దర్వాజా సింహవాహిని అమ్మ వారికి బోనాలు సమర్పించడంతో పాటు హైదరాబాద్ లోని పలు ఆలయాల్లో బోనాల వేడుకలు నిర్వహించనున్నారు.   రేపు బోనాలు, ఎల్లుండి రంగం, ఫలహారం బండ్ల ఊరేగింపు పోతరాజుల విన్యాసాలు ఉంటాయి.   బోనాల పండుగ సందర్భంగా ఎల్లుండి రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది.      సింహవాహిని మహంకాళి లాల్ దర్వాజా ఆలయ పరిసర ప్రాంతాల్లో   భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు   రేపు, ఎల్లుండి ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్      నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్   ఒక ప్రకటనలో తెలిపారు.       నాగులచింత,  సుధాటాకీస్ వైపు నుంచి లాల్‌దర్వాజా వైపునకు వచ్చే వాహనాలను గౌలిపురా వైపునకు పంపుతారు. చార్మినార్ వైపు నుంచి నల్లచింత వైపుకు వచ్చే వాహనాలను హరిబౌలి , ఓల్గా హోటల్ వైపునకు  మళ్లిస్తామని పేర్కొన్నారు.  అంబర్‌పేటలోని శ్రీ మహంకాళి ఆలయం పరిసరాల్లో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి.

**డెస్క్**

**వనపర్తి జిల్లా**

వనపర్తి జిల్లా మున్సిపాలిటీలలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా ఐదు మునిసిపాలిటీలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.  మురుగు కాలువలలో డెసిల్టింగ్ పనులు , తడి చెత్త, పొడి చెత్త సేకరణ ,  వీధి కుక్కలకు వాసెక్టమి శస్త్ర చికిత్సలను చేపడుతున్నారు.      100 రోజుల పారిశుధ్య కార్యాచరణపై వనపర్తి మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు ఆకాశవాణితో మాట్లాడుతూ....

**సౌండ్ బైట్: వెంకటేశ్వర్లు, వనపర్తి మున్సిపల్ కమీషనర్**

**పీటీసీ-వనపర్తి**

**ఇప్పుడే అందిన వార్త:**

వచ్చే  రెండు గంటల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ పలు ప్రాంతాలలో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరించింది. మధ్యాహ్నం  రెండునర గంటల తర్వాత బీరంగూడ, ఆర్‌సీ పురం, మియాపూర్, సెరిలింగంపల్లి, చంద్రాయణగుట్ట, హాయత్‌నగర్, బాలాపూర్,  షంషాబాద్,  రాజేంద్రనగర్ ప్రాంతాల్లో చెదురుమదురుగా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండని అధికారులు చెప్పారు. వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

**-----MSL**

**WEATHER UPDATE**

రాష్ట్రవ్యాప్తంగా  ఈ రోజు, రేపు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.   ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని చెప్తూ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా నిన్న సాయంత్రం నుంచి రాత్రి వరకు రాష్ట్రంలో అనేక చోట్ల భారీ వర్షం కురిసింది.  సికింద్రాబాద్  ప్రాంతంలోమని పలు  కాలనీ ల్లో ఇళ్లలోకి వరద నీరు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద కారణంగా పలు వాహనాలు నీట మునిగాయి. ఇళ్లలోని నీటిని మోటార్ల ద్వారా అధికారులు బయటికి తోడుతున్నారు. విద్యుత్ సరఫరా పునరద్ధరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జనగామ జిల్లాలో  నిన్న రాత్రి భారీ వర్షం కురిసింది.     జిల్లాలోని దేవరుప్పుల  మండలం కోలుకొండలో అత్యధికంగా 80.5 మిల్లీమీటర్లు వర్షం కురిసింది.

**PN/పీటీసీ-జనగామ**

**జలాశయాలు**

ఎగువన కృష్ణా పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. జూరాల నుంచి లక్షా 19 వేల క్యూసెక్కులు, సుంకేశుల నుంచి 39 వేల క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి, సాగునీటి కోసం 67 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అఢుగులు కాగా, ప్రస్తుతం 881 అడుగులకు చేరింది.

**డెస్క్**

**సిఐటియు**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ చిల్డ్రన్ పార్క్ లో మున్సిపల్ కార్మిక యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ .... మున్సిపాలిటీకి ఆవిర్భవించి 17 నెలలు పూర్తయినప్పటికీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని , ఇది ఇలాగే కొనసాగితే సమ్మె చేస్తామని హెచ్చరించారు.

**పీటీసీ-ఆసిఫాబాద్**

**ఆసిఫాబాద్ జిల్లా జడ్జి**

కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా జడ్జి ఎం.వి.రమేష్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో అండర్ ట్రయల్ కేసులకు సంబంధించి ఈ రోజు ఆయన సీనియర్ సివిల్ జడ్జి యువరాజ , డీఎస్పీ రామానుజన్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ... కేసుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, బెయిల్ మంజూరు అయిన వెంటనే నిబంధనలు పాటిస్తూ వారిని విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

పీటీసీ-ఆసిఫాబాద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ నెల 9 నుండి 17 వరకు నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపుల్లో మొత్తం 6 వేల 159 మంది తమ ఆధార్ నమోదు , సవరణలు వంటి సేవలను పొందారని తెలిపారు. ఆధార్ కు సంబంధించి న వివరాలు తెలుసుకోవాలంటే కలెక్టరేట్‌లో సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

**PTC- B.KGM**

**టీటీడీ**

వారాంతం కావడంతో తిరుమల శ్రీవారి ఆళయంలో భక్తుల రద్దీ పెరిగింది. టోకెన్లు లేని భక్తులకు సర్వ దర్శనానికి 24 గంటల సమయం పడుతుంది. శిలా తోరణం వరకు భక్తులు వేచి ఉన్నారు. కాగా నిన్న 73 వేల మంది భక్తులు దర్శించుకోగా, 4 కోట్ల 21 లక్షల రూపాయల ఆదాయం సమకూరిందని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది.

**డెస్క్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

పోలీస్ అధికారులు , సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని , నేరాల నియంత్రణపై దృష్టి పెట్టాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గీతే సూచించారు. చందుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి , పెండింగ్, కోర్టు కేసు లు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు తెలుసుకున్నారు. నూతన టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**పీటీసీ-రాజన్న సిరిసిల్ల**